## ఆటో ఎక్స్ పో సందర్శించిన ఎంపి వద్దిరాజు



5

కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్

సోమవారం 25 నవంబర్ 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# రాజ్యాంగ పరిరక్షణ ఎస్ఎఫ్ఐ బాధ్యత

- రాజ్యం... మతం ఒక్కటి కాదు
- రాజ్యాంగ పరిరక్షణకు ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళనంతో బీజాలు
- సమాజం పట్ల స్పందించే గుణాన్ని ఎస్ఎఫ్ఐ కల్పిస్తోంది..
- భారత రాజ్యాంగం మతానికి కాదు... మతోన్మాదానికే వ్యతిరేకం
- భారతదేశం కార్పొరేట్ల రాజ్యమైంది..
- ఎస్ఎఫ్ఐ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆత్మీయ సమ్మేళనంలో వక్తలు ప్రొఫెసర్ నాగేశ్వర్, వి. కృష్ణయ్య
- 1500 మంది వరకు హాజరు...
- ఆటపాటలతో ఉత్సాహంగా సాగిన సమ్మేళనం



**ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:**

రాజ్యాంగ పరిరక్షణ ఎస్ఎఫ్ఐ బాధ్యత అన్ని, గాంధీజీ చెప్పినట్లు రాజ్యం.. మతం ఒక్కటి కాదని ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థి, ప్రముఖ విశ్లేషకులు ప్రొఫెసర్ నాగేశ్వర్ అన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళనం బీజాలు వేయాలన్నారు. భారత రాజ్యాంగం మతానికి కాదు... మతోన్మాదానికే వ్యతిరేకమని తెలిపారు. సమాజం పట్ల స్పందించే గుణాన్ని ఎస్ఎఫ్ఐ కల్పిస్తోందని తెలిపారు. ఖమ్మంలోని ఎస్ఆర్ గార్డెన్ ఏచూరి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎస్ఎఫ్ఐ ఉమ్మడి ఖమ్మం జిల్లా పూర్వ విద్యార్థుల

మిగతా 2లో..

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాల ప్రక్రియను వేగవంతం చేస్తాం

- మంత్రులు పొంగులేటి, తుమ్మల హామీ
- స్థంభాద్రి జర్నలిస్ట్ సొసైటికి మంత్రుల అభినందనలు


3





## మనమెంతో మనకంత వాటా దక్కాల్సిందే...

4



## ఎల్లప్పుడూ.. అందుబాటులో ఉంటాం

- రెడ్డి సంఘం వన సమారాధనలో రాష్ట్ర మంత్రి పొంగులేటి, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



4

# రాజ్యాంగ పరిరక్షణ ఎస్‌ఎఫ్‌ఐ బాధ్యత

(మొదటిపేజీ తరువాయి..)

ఆత్మీయ సమ్మేళనాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఎస్‌ఎఫ్‌ఐ విజయవాడ మహాసభ ఓ నినాదం ఇచ్చింది... 'ఎస్‌ఎఫ్‌ఐ స్టూడెంట్ ఈజ్ ఏ కంప్లీట్ స్టూడెంట్' అని నమ్మితే మనం ఎక్కడున్నా ఎస్‌ఎఫ్‌ఐ విలువలతో నడుచుకునే అవకాశం లభిస్తుందన్నారు. సమాజం పట్ల స్పందించటమనేది మనకు ఎస్‌ఎఫ్‌ఐ నేర్పిందన్నారు. మరో రెండు రోజుల్లో భారత రాజ్యాంగ స్వర్ణోత్సవాలు జరగనున్న నేపథ్యంలో ఈ ఆత్మీయ సమ్మేళనం ఓ చారిత్రకతను సంతరించుకుందన్నారు. ఖమ్మం జిల్లా ఎస్‌ఎఫ్‌ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళనం తెలుగునాట రాజ్యాంగ పరిరక్షణ ఉద్యమానికి బీజాలు వేయాలన్నారు. రాజ్యాంగ విలువలపైన ఎందుకు ఉద్యమం జరగకూడదు అని ప్రశ్నించారు. మతాన్ని విద్వేషంగా వాడుతున్న వారితో ఏ రకంగా ఎస్‌ఎఫ్‌ఐ ఉద్యమంలో



లౌకికతత్వంపై ఘర్షణ పడ్డామన్నారు. ఇప్పుడు ఆ ఘర్షణ విశ్వరూపం చూస్తున్నామన్నారు. మత విశ్వాసాలున్న ప్రజలందర్నీ తాము వ్యతిరేకించాల్సిన అవసరం లేదు... కానీ మతం ఆధారంగా రాజకీయ సమీకరణాలు, సమాజంలో సంపాదిస్తున్నారని, కానీ దేశంలో కటిక పేదరికంలో మగ్గేవారు అనేక మంది ఉన్నారని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా ఎస్‌ఎఫ్‌ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళనం తెలుగునాట రాజ్యాంగ పరిరక్షణకు బీజం వేయాలనేది తన కోరికగా చెప్పుకొచ్చారు.

**భారతదేశం కార్పొరేట్ల రాజ్యం:వి. కృష్ణయ్య**

మోడీ అధికారంలోకి వచ్చాక భారతదేశం కార్పొరేట్ల రాజ్యంగా మారిందని ఎస్‌ఎఫ్‌ఐ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ కార్యదర్శి వి.కృష్ణయ్య అన్నారు. ఎస్‌ఎఫ్‌ఐ అంటే ఆకాశం ఎంత ఎత్తు ఉందో అంత ఎత్తున ఆలోచించమనే భావోద్వేగం, అధ్యయనం పోరాటం నినాదం...మా దేహం ముక్కలైనా ఈ దేశాన్ని ముక్కలు కానివ్వమని చెప్పిన సిద్ధాంతం అన్నారు. స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం మూడు లక్ష్యాలు ఢిల్లీలో మోడీ వచ్చాక ప్రమాదంలో ఉండకూడదూ అని బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ నిర్ణయించుకున్నాయన్నారు. పెట్టుబడిదారి మార్కెట్ కోసం ప్రపంచాన్ని అణుయుద్ధం వైపు పయనింపజేస్తున్నారన్నారు. సోషలిజం వైపుగా ఈ ప్రపంచాన్ని నడిపించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. వామపక్షాలు మినహా మిగిలిన రాజకీయ పార్టీలు అవినీతి చేస్తే తప్ప నడవలేని పరిస్థితి ఉందన్నారు.లి

**1500 మంది హాజరు...**

ఎస్‌ఎఫ్‌ఐ ఉమ్మడి ఖమ్మం జిల్లా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికి 1500 మంది వరకు హాజరయ్యారు. ఎస్‌ఎఫ్‌ఐ పూర్వ విద్యార్థులు, ఇప్పుడు ప్రజాప్రతినిధులుగా ఉన్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డి, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, జెడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమలరాజ్, వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్, సీఐటీయూ





పోరాడామో... ఇప్పుడు కూడా ఆ మత విద్వేషాలకు వ్యతిరేకంగా ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఒక అంకురార్పణ కావాలన్నారు. మత విద్వేషాలను వ్యతిరేకించే శక్తి రాజ్యాంగానికి ఉందన్నారు. భారతరాజ్యాంగం మతానికి వ్యతిరేకం కాదన్నారు. జస్టిస్ చిన్నపరెడ్డి ఒక తీర్పులో లౌకిక రాజ్యాంగం మతాతీత సమాజాన్ని కాదు... మతాతీత రాజ్యాన్ని కోరుతుందన్నారు. రాజ్యానికి మాత్రం మతం ఉండకూడదన్నారు. గాంధీ మహాత్ముడు ప్రపంచ నాగరికతలో ఎక్కడ కూడా మతం... దేశం ఒక్కటి కాదన్నారని తెలిపారు. రాజ్యాంగ పరమైన ఆలోచనలను కల్పించడానికి ఈ సమ్మేళనం దోహదపడితే ఇదీ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎస్‌ఎఫ్‌ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళనం తెలుగునాట రాజ్యాంగ పరిరక్షణకు బీజాలు వేయాలనేది తన కోరికగా చెప్పారు. 'రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం... రాజ్యాంగం పిలుస్తోంది' సమాజం పట్ల స్పందించే గుణాన్ని ఎస్‌ఎఫ్‌ఐ ఇచ్చిందన్నారు. స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం అనే నినాదాన్ని ఎస్‌ఎఫ్‌ఐ ఇచ్చిన రోజు దాని లోతు తెలియకపోవచ్చు కానీ ప్రస్తుత సమాజంలో దాని ఆవశ్యకత ఏంటో బోధపడుతోందన్నారు. ఎస్‌ఎఫ్‌ఐ ఉద్యమ సమయంలో భారత రాజ్యంగంలోని మౌలిక విలువలు... మతం, విద్వేషాలను రెచ్చగొట్టడాన్ని, మతాన్ని జాతీయతతో ముడిపెట్టే ఆలోచనలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. మన పోరాటం మతంపైన కాదు..మత ఉన్మాదం పైన అన్నారు. మత విద్వేషంపైనే జరిపే పోరాటంలో ఆఖరికి శ్రీ కృష్ణ పరమాత్మ కూడా కలిసి వస్తాడన్నారు. భగవద్గీత ఏడో అధ్యాయం 21వ శ్లోకంలో శ్రీ కృష్ణుడు 'ఎవరికి ఎవరియందు భక్తి విశ్వాసాలు కలిగి ఉన్నా... వారిలో వారియందు భక్తి విశ్వాసాలను నేనే కల్పిస్తాను.. అర్జున' అన్నారు. క్రీస్తును నమ్మేవాళ్లకు ఏసు పైన, అల్లాను విశ్వసించే వారికి అల్లాపైన విశ్వాసాన్ని కృష్ణుడే కల్పిస్తాడు... ఇక విద్వేషాలకు చోటెక్కడిదీ..? అని ప్రశ్నించారు. 'ఎవరు కరుణతో..దయతో.. నిర్మలమైన మనస్సుతో..' నన్ను సేవిస్తారో వారే నాకు అంత్యంత ప్రీతిపాత్రులని కృష్ణుడు స్పష్టంచేసినట్లుగా వివరించారు. అందుకే మత విశ్వాసాలు కలిగివున్న వారితో కాదు... మత విద్వేషాలు రెచ్చగొట్టే వారితో ఏ రకంగా ఎస్‌ఎఫ్‌ఐ ఉద్యమంలో పోరాడామో ఇప్పుడు కూడా మత విద్వేషాల ఆలోచనలకు వ్యతిరేకంగా ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఒక అంకురార్పణ కావాలన్నారు. రాష్ట్రాల రాజకీయ ఉనికి పైన, న్యాయవ్యవస్థ స్వయం ప్రతిపత్తిపైన, భారతీయత భావనపైన దాడి జరుగుతోందన్నారు. ఆర్థిక అసమానతలు రూపుమాయాలని, గంటకు గౌతమ్ అదానీ రూ.1600 కోట్లు

పడ్డాయన్నారు. భారతరాజ్యాంగాన్ని ఎలా కాపాడుకోవాలో మనందరికీ సీతారాం ఏచూరి విప్పిచెప్పారన్నారు. మోడీ పదేళ్లలో 252 చట్టాలు చేశారని, వీటి ద్వారా దేశంలో కార్పొరేట్ కంపెనీలు మన జీడీపీలు 3.5 ట్రిలియన్ డాలర్స్, 50శాతం కార్పొరేట్ కంపెనీల వాటా అయిందన్నారు. రైతుల విత్తనాలు, ఎరువులు, పురుగుమందులన్నింటిపై కార్పొరేట్ కంపెనీల పెత్తనమేనని తెలిపారు. ప్రజల చేతుల్లో ఉండాల్సిన స్వాతంత్ర్యం ఇప్పుడు ఎవరి చేతుల్లో ఉందని ప్రశ్నించారు. భారత స్టాక్ మార్కెట్లోని 1500 కంపెనీల్లో 50 శాతం కార్పొరేట్ వాటాగా సీతారాం ఏచూరి స్పష్టం చేశారన్నారు. ప్రజలందరీ స్వాతంత్ర్యం కార్పొరేట్ స్వాతంత్రంగా మారుతోందన్నారు. ప్రజాస్వామ్యయుతంగా నడవాల్సిన పార్లమెంట్ పది బాడీలన్నీ మోడీ, ఆర్‌ఎస్‌ఎస్ ఏ నిర్ణయం చేస్తే ఆ ప్రకారం జరగాల్సిందేనన్నారు. రాష్ట్రాల హక్కులను కూడా హరించి వేస్తున్నారని, చివరకు పంట కాల్వల్లో పారే నీరు కూడా తమ నియంత్రణలో ఉంటుంది, దానికి కావాల్సిన డబ్బులు పంపించమని రాష్ట్రాలకు కేంద్రం అల్టిమేటం జారీ చేసిందన్నారు. దేశంలోని 11 కోట్ల హెక్టార్ల భూములను రెండేళ్లలో డిజిటలైజ్ చేయాలని కేంద్రం ఆదేశాలు ఇచ్చినట్లు చెప్పారు. రాజ్యాంగమైనా ఉంటుందా..? అంటే

జాతీయ కోశాధికారి ఎం.సాయిబాబు, తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్, నంది అవార్డు గ్రహీత దేవేంద్ర తదితరులు ప్రసంగించారు. ఎస్‌ఎఫ్‌ఐ పూర్వ విద్యార్థులు ఆలపించిన గేయాలు, చిన్నారుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా భారతీయతకు భాష్యం, నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్ ప్రచురించిన సీతారాంఏచూరి, జనవిజ్ఞాన వేదిక జీవ పరిణామం తదితర పుస్తకాలను అతిథులు ఆవిష్కరించారు. దీనికి ముందు ఎస్‌ఎఫ్‌ఐ జాతీయ మాజీ కార్యదర్శి సీతారాం ఏచూరి, ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యదర్శి మాటూరి రామచంద్రరావు సహా అసువులు బాసిన ఎస్‌ఎఫ్‌ఐ పూర్వ విద్యార్థులకు సంతాపం తెలుపుతూ తీర్మానాన్ని ఎస్‌ఎఫ్‌ఐ ఉమ్మడి జిల్లా మాజీ కార్యదర్శి ఏజే రమేష్ ప్రవేశపెట్టారు. దీనికి ముందు ఎస్‌ఎఫ్‌ఐ పతాకాన్ని సీనియర్ పూర్వ విద్యార్థి కొండపల్లి పావన్ ఆవిష్కరించగా... మరో విద్యార్థి ఉన్నం లక్ష్మీనారాయణ రాజ్యాంగ ప్రవేశిక పఠనం ప్రతిజ్ఞ చేయించారు. ఎస్ ఎఫ్ ఐ పూర్వ విద్యార్థుల వేదిక కన్వీనర్ ఎం.సుబ్బారావు, ఎస్‌ఎఫ్‌ఐ ఆత్మీయ సమ్మేళనం కన్వీనర్ వెల్లంపల్లి శ్రీనివాసరావు, అద్దంకి విప్లవ్ కుమార్, అనురాధ, కళ్యాణం వెంకటేశ్వరరావు అధ్యక్షవర్గంగా ఈ ఆత్మీయ సమ్మేళనం కొనసాగింది.

## మున్నూరు కాపులు సంఘటితంగా ముందుకు సాగాలి:ఆర్జేసి కృష్ణ



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

మున్నూరు కాపులు సమస్యల పరిష్కారం కోసం సంఘటితం గా ముందుకు సాగాలని ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండాల కృష్ణ సూచించారు. ఆదివారం మధిర మున్నూరు కాపు కులస్థుల వన సమారాధన కార్యక్రమం లో మాజీ ఎం.ఎల్. ఏ.సామినేని ఉదయభాను,కృష్ణ అతిదులు గా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ మున్నూరు కాపు కులస్తులు సంఘటితంగా ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. మున్నూరు కాపు కులస్తులు బీసీ కులాల వారిని కూడా కలుపుకొని కులస్తుల అభివృద్ధి కి పాటుపడాలని అన్నారు. సామాజికంగా ఎదిగేందుకు రాజకీయంగా రాణించాలని సూచించారు.దీనికోసం రానున్న పంచాయతీ ఎన్నికల్లో మున్నూరు కాపు కులస్థుల ను గెలిపించు కోవాలని పేర్కొన్నారు.సమస్యలతో వచ్చే కులస్తులకు అండగా నిలవాలని సూచించారు.ప్రతీ ఒక్కరూ చైతన్యం పెంపొందించుకుని అదేవిధంగా ఎదురయ్యే అసమానతల ను ఎదురించి ముందడుగు వేయాలని అన్నారు. కులబాందవులకు తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు ఎల్ల వేళలా సిద్ధంగా ఉంటానని చెప్పారు. అనంతరం కృష్ణ ను ఘనం గా సన్మానించారు.

## ఖమ్మంలో కుల వివక్షత దారుణం..

- బాణోత్ భద్రునాయక్

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్



మత సామరశ్యానికి చిరునామాగా ఉన్న ఖమ్మం జిల్లాలో కుల వివక్షత జాడ్యం వెలుగుచూడడం దారుణమని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేధిక జిల్లా కన్వీనర్ బాణోత్ భద్రునాయక్ ఆదివారం ఓ ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం కరుణగిరి ప్రాంతంలోని ఒక అపార్ట్? మెంటులో మాత్రమే ఇలాంటి ఉదంతం చోటుచేసుకుందని, మరెక్కడా లేదని భావించడం తప్పని ఖమ్మంలోని చాలా ప్రాంతాలలో వెలుగు చూడని కుల వివక్షత దాగిఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎక్కడో హైదరాబాదు లేదా కరీంనగర్?, నిజామాబాద్, మహబూబ్ నగర్ ప్రాంతాల్లో మాత్రమే మత కలహాలు జరగడం, కుల వివక్షత ఘటనలు చోటుచేసుకోవడం చాలా సార్లు మనం గమనించి ఆశ్చర్యపోతున్నాము. నిజానికి ఇది ఖమ్మంలో కూడా ఎప్పటినుండో కానరాకుండా జరుగుతోందని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు అంటే చిన్నచూపుకు కారణం గత దశాబ్ద కాలం నుంచి బాగా పెరిగిన బీజేపీ ప్రాభల్యం దీనిని ఖమ్మం జిల్లాలోని కుల ప్రజా సంఘాలు, వివిధ పార్టీల నాయకులు తీవ్రంగా ఖండించడమే కాకుండా, దీనిపై ఒక కార్యచరణను రూపొందించాలని కోరారు. మతతత్వ, కులతత్వ, విక్షను ప్రదర్శిస్తున్న నిందితులను కఠినంగ శిక్షించాలని డిమాండ్ చేశారు.

# జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల పక్రియను వేగవంతం చేస్తాం

- మంత్రులు పొంగులేటి,తుమ్మల హామి
- స్థంభాద్రి జర్నలిస్ట్ సోసైటికి మంత్రుల అభినందనలు

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్





ఖమ్మం నియోజకవర్గంలోని అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్ల స్థలాలను అందించే పక్రియను వేగవంతం చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గ్రహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావులు స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు పొందిన మూడు జర్నలిస్ట్ యూనియన్లు టియుడబ్ల్యుజె (ఐజెయు), టియుడబ్ల్యుజె (టి జె ఎఫ్),టిడబ్ల్యుజెఎఫ్ (ఫేడరేషన్) ఆధ్వర్యంలో స్థంభాద్రి జర్నలిస్ట్ హౌజింగ్ సోసైటి నూతన పాలకవర్గ సభ్యులు ఆదివారం ఇద్దరు మంత్రులను కలిసింది. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్ళ స్థలాలను వీలైనంత తొందరగా ఇళ్ళ స్థలాలను అందించాలనే క్రతనిశ్చయంతో ఉందన్నారు. ఖమ్మంలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్ళ స్థలాలను అందించాలనే సానుకూల ద్రక్పథంతోనే ఈ ప్రజా ప్రభుత్వం ఉందన్నారు. ఖమ్మంలో సోసైటి ద్వారా అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్ధ స్థలాలు దక్కే విధంగా మూడు యూనియన్లు సమిష్టిగా క్రషి చేయాలని ఈ సందర్భంగా మంత్రులు సూచించారు. ప్రభుత్వం తరుపున ఏలాంటి ఇబ్బందులు ఉన్నతమ ద్రష్టికి తీసుకోస్తే వెంటనే పరిష్కరిస్తామని ఇద్దరు మంత్రులు హామి ఇచ్చారు. జర్నలిస్టుల బ్రంధం కలిసిన వెంటనే స్పందించిన మంత్రి తుమ్మల వెనువెంటనే ఖమ్మం జిల్లా కలెక్టర్ కు ఫోన్ చేసి జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల పక్రియను వేగవంతం చేయాలని అదేశించారు. మరో మంత్రి పొంగులేటి కూడా సానుకూలంగా స్పందించారు. సోసైటికి అదనంగా కేటాయించాల్సిన 8 ఎకరాల స్థలం సమస్యను కూడా వీలైనంత తొందరగా పరిష్కరిస్తానని హామి ఇచ్చారు. మరోసారి యూనియన్, సోసైటి ముఖ్యులతో భేటి అవుతానని హామిఇచ్చారు ఈ సందర్భంగా ఇద్దరు మంత్రులు జర్నలిస్ట్ సోసైటి కొత్త పాలకవర్గాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజె (ఐజెయు) రాష్ట్ర కార్యదర్శి కె రాంనారాయణ, జిల్లా శాఖ అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, టియుడబ్ల్యుజె (టిజెఎఫ్)జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, టిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర కమిటి సభ్యుడు రాము తోపాటు స్థంభాద్రి హౌజింగ్ సోసైటీ అధ్యక్షులు కనకం సైదులు, కోశాధికారి వెన్నబోయిన సాంబశివరావు, ఉపాధ్యక్షులు మైసపాపారావు, డైరెక్టర్లు పివి సత్యనారాయణ, బత్తిని వాసు,అలస్యం అప్పారావు, కో అప్షన్ మెంబర్ ప్రశాంత్ రెడ్డి, సీనియర్ పాత్రికేయులు నల్లజాల వెంకట్రావు(ఆంధ్రజ్యోతి), లింగయ్య(ఈనాడు), పొన్నం శ్రీధర్(ది హిందూ),మామిడాల భూపాల్ రావు(ఎన్ టివి), మహేందర్(సాక్షిటివి), టియుడబ్ల్యుజె (ఐజెయు) రాష్ట్ర కమిటి సభ్యులు మాటేటి వేణుగోపాల్ రావు, నాయకులు మైనోద్దీన్, జనార్ధనాచారి, నామ పురుషోత్తం, సత్యనారాయణ, ఏలూరి వేణు, చెరుకుపల్లి శ్రీనివాస్, కళ్యాణ్, మేడిరమేశ్, గోపాల్ రావు, అర్బన్ ప్రసాద్, శ్రీనివాస్, టియుడబ్ల్యుజె(టిజిఎఫ్)జిల్లా కార్యదర్శి చిత్రారవి, నాయకులు వెంకటరమణ, కోటేశ్వర్ రావు,జగదీశ్ , రజీనికాంత్, గుద్దేటి రమేశ్ బాబు, రాఘవ, చక్రి, జానిపాష, నాగరాజు, టౌన్ రిపోర్టులు రాంబాబు, సాయి,గోపి, ఉమేశ్ , రవి, మహిళ జర్నలిస్టులు మధులత, ఈశ్వరీ , ఫ్రింట్ అండ్ ఎలక్రానిక్ మీడియా ప్రతినిధులు , వీడియో, ఫోటో జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# మీ సహకారంతోనే ఉన్నతస్థాయికి...!

- కుమ్మరుల వనమహొత్సవంలో మంత్రి పొంగులేటి

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్





ప్రజలందరీ సహకరంతోనే తాను ఉన్నత స్థాయికి ఎదుగుతున్నట్లు తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం నగరంలోని బల్లేపల్లి మూడవ డివిజన్లోని మలీదు జగన్ వారి మామిడితోటలో శ్రీ మొల్లమాంబ కుమ్మర సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనమహొరీత్సాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... ప్రజల ఆశీస్సులు, దీవెనలతోనే ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిందని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో అన్ని వర్గాల లాగానే కుమ్మర కులస్తులు కూడా ఏకతాటిపై నిలిచి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. కుమ్మరుల న్యాయపరమైన సమస్యలన్నింటినీ పరిష్కారిస్తానని హామీ ఇచ్చారు. ఎంపీ రఘురాం రెడ్డి కూడా మంత్రి వెంట ఉన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మొగిలిచర్ల సైదులు, దరిపల్లి చంద్రశేఖర్, గౌరవ అధ్యక్షులు సిలువేరు జనార్ధన్, నాయకులు కోరంపల్లి శ్రీనివాస రావు, చలిగంటి బిక్షమయ్య, దరిపల్లి వీరబాబు, చలిగంటి శ్రీనివాసరావు, మల్లాల రాధాకృష్ణ, ఖమ్మంపాటి రమేష్, దునుకు వేలాద్రి, తిగుళ్ళ వెంకటరమణ, రాజు, సరవయ్య, మహేష్, చందు, హరీష్, శంకర్, వెంకటేశ్వర్లు, వీరబాబు, శ్రీకాంత్, శ్రీనివాసరావు, వెంకటరమణ, వెంకట నారాయణ, వెంకటేశ్వరరావు, బుచ్చి రాములు, చంటి, వెంకటేశ్వర్లు, వీరా శేఖర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## నవ దంపతులకు ఎంపీ వద్దిరాజు ఆశీస్సులు



**కొత్తగూడెం, కెరటం న్యూస్ ప్రతినిధి**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నూతన దంపతులు జినిత్ (జిన్ను)-ఈశ్వరిలకు తన ఆశీస్సులు అందజేశారు.కొత్తగూడెం మునిసిపల్ చైర్ పర్సన్ కాపు సీతామహాలక్ష్మీ-కృష్ణ (టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి)ల ప్రథమ పుత్రుడు జిన్నిత్ పెళ్లి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పాలకొల్లుకు చెందిన జాగు నర్సింహామూర్తి-పద్మల కనిష్ఠ పుత్రిక ఈశ్వరితో ఇటీవల ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర తన సన్నిహితులు ఆకుల గాంధీ, మరికల్ పోత సుధీర్, శీలంశెట్టి వీర భద్రంలతో కలిసి ఆదివారం సాయంత్రం కొత్తగూడెం లోని కాపు కృష్ణ నివాసానికి వెళ్లి అక్షింతలు వేసి నూతన దంపతులు జినిత్ -ఈశ్వరిలను ఆశీర్వదించారు. వారు జినిత్ తల్లిదండ్రులు కృష్ణ-సీతామహాలక్ష్మీలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రార్థన మందిరాల నిర్మాణానికి మంత్రి పొంగులేటి వితరణ



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలంలోని పలు ప్రార్థన మందిరాల నిర్మాణానికి ఆదివారం విరాళాలు అందజేశారు. భైరవునిపల్లి గ్రామంలో కాటమయ్య దేవాలయానికి రూ. రెండు లక్షలు, బంగారు మైసమ్మ దేవాలయానికి రూ.50వేలు, గువ్వలగూడెం గ్రామంలోని గంగమ్మ తల్లి దేవాలయానికి రూ. 50వేలు, మసీదు నిర్మాణానికి రూ. 50వేలను అందించారు. అదేవిధంగా నేలకొండపల్లి గ్రామంలోని కాటమయ్య ఆలయానికి రూ. లక్ష, మంగాపురం తండా సేవాలాల్ గుడికి రూ. లక్షను అందజేశారు. ఈ మొత్తాన్ని మంత్రి పొంగులేటి తన క్యాంపు కార్యాలయంలో ఆయా ప్రార్థన మందిరాల కమిటీ బాధ్యులకు, నాయకులకు ఇచ్చారు.

# మనమెంతో మనకంత వాటా దక్కాల్సిందే...

- **మున్నూరుకాపు వనసమారా ధనలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర**

**కొత్తగూడెం, బ్యూరో, కెరటం న్యూస్**

రాజకీయాలలో న్యాయమైన హక్కుల సాధనకు, వాటా దక్కించు కునేందుకు మనమందరం మరింత సంఘటితంగా ముందుకు సాగుదామని మున్నూరుకాపు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు. రాష్ట్ర జనాభాలో మున్నూరు కాపులు 20శాతానికి పైగా ఉన్నప్పటికి సరైన ప్రాతిని ధ్యం లభించకపోవడం విచారకర మన్నారు. కార్తీక మాసం సందర్భంగా కొత్తగూడెంలో మున్నూరుకాపు సంక్షేమ సంఘం ఆదివారం ఏర్పాటు చేసిన వనసమారాధన మహోత్సవా నికి ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మున్నూరుకాపు లకు సముచిత రీతిలో పదవులిచ్చి గౌరవిం చారన్నారు. తనతో పాటు మరో ఇద్దరిని రాజ్యసభ కు పంపారని, ఆరుగురిని ఎమ్మెల్సీ లను చేశారని,పది మందికి ఎమ్మెల్యే సీట్లిచ్చి,ఇద్దరిని హైదరాబాద్ మహానగర మేయర్లను చేసి గుర్తింపునిచ్చారని వివరిం చారు. అదే కాంగ్రెస్ గత ఎన్నికల్లో ముగ్గురికి ఎమ్మెల్యే సీట్లిస్తే, అందులో ఒకరే గెలిచారని, మంత్రిమండలిలో స్థానం కల్పించలేదని ఎంపీ



రవిచంద్ర ఆవేదన వ్యక్తంచేశారు. కులగణన సందర్భంగా మన వాళ్లు మున్నూరుకాపు అని తప్పకుండా రాయాలని, జనాభాలో పెద్ద సంఖ్యలో ఉన్న విషయాన్ని నిరూపించు కోవాలని సలహానిచ్చారు. అవసరమైన, ముఖ్యమైన ప్రతి సందర్భంలో కూడా మనం బల ప్రదర్శన చేయాలని, సంఘటిత శక్తిని చాటి చెప్పాలన్నారు. వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీ, లోకసభ సీట్లు పెరుగుతాయని, మహిళా, బీసీ రిజర్వేషన్లు అమలు కానున్నాయని ఈ అవకాశాన్ని మనం సద్వినియోగం చేసుకో వలసిన అవసరం ఉందని ఎంపీ వద్దిరాజు వివరించారు. ఇందుకుగాను మనం ఇతర బీసీ కులాల వారితో స్నేహభావాన్ని పెంపొం దించుకుంటూ రాజ్యాధికారం వైపు వడివడిగా అడుగులు వేద్దామన్నారు. హైదరాబాద్ కోకాపేటలో కేసీఆర్ కేటాయించిన విలువైన ఐదెకరాలలో మున్నూరుకాపు భవనాన్ని గొప్పగా నిర్మించేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశామన్నారు. అలాగే, కొత్తగూడెం, పాల్వంచలలో భవనాల



నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందజేస్తానని ఎంపీ రవిచంద్ర హామీనిచ్చారు. కార్యక్రమంలో మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, మునిసిపల్ ఛైర్ పర్సన్ కాపు సీతామహాలక్ష్మీ, మున్నూరుకాపు ప్రముఖులు ఎడవెల్లి కృష్ణ,గడల శ్రీనివాసం —వు, ఆకుల గాంధీ,వనమా రాఘవ,మరికల్ పోత సుధీర్ కుమార్, శీలంశెట్టి వీరభద్రం,రంగా కిరణ్,కాపు కృష్ణ,ఆళ్ల మురళి, భీమా శ్రీధర్, సత్యభామ, భండారు రుక్మేందర్ రావు,కాసుల వెంకట్,కొత్వాల శ్రీనివాస్,జోగం తారక రామారావు, వల్లాల ప్రసాదరావు, హన్మంతరావు, బాపట్ల మురళి, తోట దేవీప్రసన్న, రావి రాంబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా "జై తెలంగాణ"," జైజై మున్నూరుకాపు","వర్థిల్లాల్లి వర్థిల్లాల్లి మున్నూరు కాపుల ఐక్యత వర్థిల్లాలి"అనే నినాదాలు మిన్నంటాయి. ఈ మహోత్సవానికి పెద్ద సంఖ్యలో హాజరైన మున్నూరు కాపులంతా ఆత్మీయంగా పలకరించుకుంటూ భోజనాలు చేశారు.

# ఎల్లప్పుడూ.. అందుబాటులో ఉంటాం

**రెడ్డి సంఘం వన సమారాధనలో రాష్ట్ర మంత్రి పొంగులేటి, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి**

**మధిర టౌన్, కెరటం న్యూస్**

ప్రజలందరికీ ఎల్లప్పుడూ.. అందుబాటులో ఉంటామని.. అన్ని ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. మధిర తునికపాడు వద్ద మామిడి తోటలో ఆదివారం నిర్వహించిన రెడ్డి సంఘం వారి వనభోజనాలకు వీరు హాజరై.. సహపంక్తి భోజనాలు చేశారు. ఈ



సందర్భంగా మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. ఇలాంటి వన సమారాధనలతో అందరిలో ఐక్యత పెరుగుతుందని, ఆరోగ్యకర వాతావరణ%శీ% నెలకొంటుందని అన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా.. కాంగ్రెస్ పాలన సాగుతోందని.. అందరికీ అండగా ఉంటామని అభయమిచ్చారు.

**డాక్టర్ కోటా రాంబాబు నివాసానికి..**

రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మధిర లోని కాంగ్రెస్ జిల్లా నేత డాక్టర్ కోటా రాంబాబు నివాసానికి వెళ్లారు. అక్కడ తేనీటి విందు స్వీకరించి.. కాంగ్రెస్ పార్టీ శ్రేణులను కలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో.. మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి, కొప్పుల చంద్రశేఖర్, రెడ్డి సంఘం బాధ్యులు ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, శీలం వెంకటరెడ్డి, బ్రహ్మారెడ్డి, నాగిరెడ్డి, నాయకులు అనంతరెడ్డి, ఉమ్మినేని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ, హైదరాబాదు లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవా రుజామున తుదిశ్వాస విడిచిన ఇల్లందు మాజీ ఎమ్మెల్యే ఊకే అబ్బయ్య మృతి పట్ల బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు విచారం వ్యక్తం చేస్తూ సంతాపం తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం పాటుప డిన అబ్బయ్య సేవలు మరువలేనివి అన్నారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా ఇల్లెందు నియోజకవర్గ అభివృద్ధిలో తన ముద్ర వేశారని అలానే ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యల పరిష్కారానికి ఆయన అహర్నిషలు కృషి చేశారన్నారు. 2009లో తాను ఖమ్మం నుంచి ఎంపీగా



గెలిచిన సమయంలో అబ్బయ్యకు ఇల్లందు నియోజకవర్గం నుంచి టీడీపీ తరపున టికెట్ ఇప్పించి ఎమ్మెల్యేగా గెలిపించుకున్న విషయాన్ని ఈ సందర్భంగా మాజీ ఎంపీ నామ గుర్తు చేసుకున్నారు. అబ్బయ్య గారి మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సంతాపం తెలుపుతూ ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.

# ఆటో ఎక్స్ పో సందర్శించిన ఎంపి వద్దిరాజు

## మహారాష్ట్రలో ఘన విజయం పట్ల తాండ్ర వినోద్ రావు హర్షం



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**
కీలకమైన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వం లోని మహా యుతి కూటమి కాంగ్రెస్ జట్టును మట్టికరిపించి ఘన విజయం సాధించడం పట్ల ఖమ్మం పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు హర్షం వ్యక్తం చేసారు. మోడీ జీ, అమిత్ షా జీ, నడ్డాజీ నేతృత్వంలో బీజేపీ పట్ల ప్రజలకున్న అమితమైన విశ్వాసానికి ఈ ఎన్నికల ఫలితాలు దర్పణం పడతాయని ఆయన వ్యాఖ్యానించారు. హిందూ సమాజంపై విషం చిమ్మే శక్తుల కెప్టెన్ గా రాహుల్ గాంధీ చేసిన అసత్య ప్రచారాన్ని ప్రజలు ఓటు తో తిప్పి కొట్టారని ఆయన వ్యాఖ్యానిఏచారు. తెలుగు ప్రజలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఇప్పుడు స్వర్ణ్‌తో టచ్‌లో ఉన్న వినోద్ రావు మహారాష్ట్ర ఫలితాలు వెలువడగానే బంధు మిత్రులు, కుటుంబ సభ్యులు, కార్యకర్తల తో కలిసి మిఠాయిలు పంచి సంబరాలు జరిపారు. “ఇది దేశంలో బీజేపీ ప్రభంజనానికి, మోడీ జీ అద్భుత పాలనకు నిలువెత్తు నిదర్శనం. గత ఎన్నికల్లో సువర్ణావకాశం చేజార్చుకున్న ఖమ్మం ఓటర్లు సైతం జరిగిన తప్పునకు చింతిస్తున్నారు. తెలంగాణలో కమల వికాసానికి మహారాష్ట్ర ప్రజల తీర్పు రూఢి చేస్తోంది,” అని వినోద్ రావు అన్నారు. మహారాష్ట్ర లో ప్రచారం చేసి విజయానికి దోహదపడిన తెలంగాణ బీజేపీ నేతలు, మంత్రులకు ఆయన అభినందనలు తెలిపారు.

## భూ సమస్య, ఇసుక సొసైటీ సమస్యల పరిష్కారానికి ఏఎంఎస్పి కృషి



**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం నవంబర్ 24 :** భూ సమస్యలపై ఇసుక సొసైటీ సమస్య పరిష్కారానికి ఆదివాసి సంక్షేమ పరిషత్ కృషి చేస్తుందని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సోయం కామరాజు అన్నారు. ఆ సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఈసాల సురేష్ రాష్ట్ర కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు తో కలిసి ఆదివారం దుమ్ముగూడెం మండలం రేగుబల్లి,నడికుడి,నందుల చలక తదితర గ్రామాలలో విస్తృత పర్యటించిన వారు ఆ ప్రాంతంలో దీర్ఘకాలికంగా నెలకొని వున్న భూ సమస్యల( సర్వేనెంబర్ :15/1), గురించి అక్కడ స్థానికంగా ఉన్న ఇసుక సొసైటీ ర్యాంపుల సమస్యలను అక్కడ ప్రజలతో మాట్లాడి తెలుసుకున్నారు , ఆయా సమస్యలను ఆదివాసి సంక్షేమ పరిషత్ ముందుండి సమస్యల పరిష్కారానికి సోమవారం జిల్లా స్థాయిలో జరిగే గ్రీవెన్స్ డే లో కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సవలం హరి శంకర్ ఏ ఎస్ పి మణుగూరు ప్రెసిడెంట్, గొగ్గెల కోటి, కంగల ప్రవీణ్, కారం జోగారావు, కొర్స లక్ష్మి ,మాయమ్మ, వీరమ్మ,కణితి అర్జమ్మ, కొర్స బ్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**
కస్టమర్లకు అన్ని రకాల వాహనాలు ఒకే చోట అందుబాటులో ఉండేలా ఆటో ఎక్స్ పో నిర్వహించిన నమస్తే తెలంగాణ,టీ న్యూస్, తెలంగాణ టుడే యాజమాన్యం మంచి పని చేసిందని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అభినందించారు. నమస్తే తెలంగాణ, టీ న్యూస్, తెలంగాణ టుడేల ఆధ్వర్యాన ఆదివారం సాయంత్రం ఖమ్మంలో ఏర్పాటు చేసిన ఆటో ఎక్స్ పో ముగింపు కార్యక్రమానికి ఎంపీ రవిచంద్ర ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,నమస్తే తెలంగాణ, టీ న్యూస్ తెలంగాణ ఉద్యమంలో ముఖ్య భూమిక పోషించాయని, వార్తలు, కథనాలతో ప్రజల్ని మరింత చైతన్యపర్చాయన్నారు.అలాగే,స్వామి కార్యంతో పాటు స్వకార్యం నిర్వహిస్తూ ఇటువంటి కార్యక్రమాల ద్వారా సమాజానికి సేవలందిస్తున్నా



యని నమస్తే తెలంగాణ, టీ న్యూస్, తెలంగాణ టుడేలను ఎంపీ రవిచంద్ర ప్రశంసించారు.ఈ సంస్థలు ప్రాపర్టీ షోలు నిర్వహిస్తూ ప్లాట్స్,ఇండ్లు,విల్లాలు,ఫ్లాట్స్ కొనుగోలు చేసే ప్రజలు మోసపోకుండా విశేష సేవలందిస్తున్నాయని కొనియాడారు. ఈ ఎక్స్ పో ద్వారా అన్ని రకాల ఆటో మొబైల్ కంపెనీల వాహనాలు ఒకే చోట ప్రదర్శించడం వల్ల కస్టమర్లు షోరూంలకు తిరుగాల్సిన ఇబ్బందులు తప్పుతాయని పేర్కొన్నారు. అదేవిధంగా ద్విచక్ర వాహనాలు, కార్లు కొనుగోలు చేయదల్చిన వారికి వెంటనే రుణ సదుపాయం కల్పించడానికి ప్రముఖ బ్యాంకుల ప్రతినిధులను ఇందులో





భాగస్వాములను చేయడం అభినందనీయమన్నారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు ఆటో ఎక్స్ పోలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సందర్శించి వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు, ఎలక్ట్రికల్ ద్విచక్ర వాహనాన్ని నడిపి చూశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శీలంశెట్టి వీరభద్రం ప్రసంగిఏచారు.ఎక్స్ పో నిర్వహించిన ఆ యా సంస్థల ప్రతినిధులు వేణు, సాంబశివరావు, బోయిన శేఖర్, రాంబాబు తదితరులు ఎంపీ రవిచంద్ర చేత ఆటో మొబైల్ షో రూంల యజమానులు,ఆ యా బ్యాంకుల ఉద్యోగులకు జ్ఞాపికలు అందించారు.

## దుమ్ముగూడెం మండల సిపిఎం కార్యదర్శిగా కారం పుల్లయ్య



**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం నవంబర్ 24:** దుమ్ముగూడెం శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి కళ్యాణ మండపంలో శనివారం జరిగిన సిపిఎం పార్టీ 9వ దుమ్ముగూడెం మండల మహాసభలో మండల కార్యదర్శిగా కారం పుల్లయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గత మండల కార్యదర్శిగా కారం పుల్లయ్య బాధ్యతలు నిర్వహించగా రెండోసారి తిరిగి మండల కార్యదర్శిగా ఎన్నుకోబడ్డాడు. 9 మందితో కార్యదర్శి వర్గ సభ్యులను ఎన్నుకోవడంతోపాటు మొత్తం 26 మందితో నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు.

## నాణ్యమైన వైద్య సేవలు అందించాలి



**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం నవంబర్ 24:** ప్రభుత్వ ఆస్పత్రుల్లోఅన్ని రకాల వైద్య పరీక్షలు కల్పించి సూపర్ స్పెషాలిటీ వైద్యం అందించాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథ మాస్ లైన్ అనుబంధ పిఒడబ్ల్యు, పివైఎల్ సంఘాలు డిమాండ్. ఈ మేరకు రామచంద్రుని పేట గ్రామంలో ఆ సంఘం మండల అధ్యక్షులు కల్లూరు చంద్రమ్మ అధ్యక్షతన ఆ సంఘాలు ముద్రించిన గోడపత్రికలను ఆవిష్కరించారు ప్రభుత్వ హాస్పటల్ ను బలోపేతం చేయాలని హాస్పటల్లో ఖాళీగా ఉన్న డాక్టర్ నర్స్ ల్యాబ్ టెక్నీస్ పోస్టులు భర్తీ చేయాలి హాస్పటల్లో అన్ని రకాల వైద్య పరీక్ష సదుపాయాలు సౌకర్యం కల్పించాలి అన్ని రకాల మందులు అందుబాటులో ఉండాలి జిల్లా హాస్పిటల్ ని ఆధునిక వైద్య పరికరాలతో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ తో వైద్య సేవలు అందించాలి నాయకులు డిమాండ్ చేశారు ప్రాథమిక ఏరియా హాస్పటల్ లో వైద్య సౌకర్యాలు మెరుగు పరచాలి ప్రభుత్వ హాస్పటల్లో మౌలిక వసతులు కల్పించాలి డాక్టర్లకు నర్సులకు రక్షణ కల్పించాలి ప్రైవేటీ కార్పొరేటీ హాస్పటల్స్‌లో ఫీజుల దోపిడిని అరికట్టాలి టెస్టులు మందుల పేరుతో ఇష్టారాజ్యంగా ఫీజుల వసూలను నియంత్రించాలి అన్నారు ఈ కార్యక్రమంలో కల్లూరు నరసమ్మ రాజేశ్వరి నాగరత్నం పెద్ద నరసమ్మ కల్లూరు శంకర్ రమేష్ వెంకటేష్ పండు మల్లేశ్వరి సాయన్న పాల్గొన్నారు.

## అట్టహాసంగా ఆర్య వైశ్యుల వన సమారాధన

- **ముఖ్య అతిథులుగా మంత్రి, ఎంపీ**







**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**
ఆదివారం చెరుకూరి వారి మామిడి తోట గొల్లగూడెం రోడ్డు నందు ఆర్యవైశ్య వన సమారాధన ఏర్పాటు చేశారు. ఉదయం 7 గంటలకు గోపూజ ఉదయం 8 గంటలకు సత్యనారాయణ స్వామి వ్రతం 9:30 గంటల నుండి సాంస్కృతిక కార్యక్రమాలు... మహిళలకు పిల్లలకు ప్రత్యేక గేమ్స్ బహుమతులు వచ్చిన ఆర్యవైశ్య సోదరులకు లక్కిడిప్ ద్వారా ప్రతి అరగంటకు ఒక గిఫ్ట్ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఎంటర్టైన్మెంట్ ప్రోగ్రాం లు ఏర్పాటు చేశారు. ఆర్యవైశ్య సోదర సోదరీమణులకు ఈ కార్యక్రమంలో సుమారు 12000 మంది పాల్గొన్నారు. వారికి అన్న ప్రసాదం చేసి ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ఆహ్వాన కమిటీ చిన్ని కృష్ణారావు, మేళ్లచెరువు వెంకటేశ్వరరావు, సోమా నరసింహారావు, తల్లాడ రమేష్, ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు శ్రీ గుమ్మడవెల్లి శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు శ్రీ గోళ్ళ రాధాకృష్ణ మూర్తి, కార్యదర్శి రాయపూడి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.